తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
22 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## పేరుకే పెద్ద పరిశ్రమలు..

# కానీ సరైన వైద్యం లేదు..

- కార్మికుల ప్రాణ రక్షణ కోసం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం అనివార్యం..
- ప్రమాదాలు వృత్తి సంబంధిత వ్యాధులతో కార్మికులు ఇబ్బందులు..
- ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంతో కార్మిక కుటుంబాలకు ఊరట..
- ప్రభుత్వం వెంటనే స్పందించాలని కార్మిక సంఘాల విజ్ఞప్తి..

**మణుగూరు, డిసెంబర్ 21 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో లక్షల మంది కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. వారు పనిచేసే ప్రాంతంలో ఏదైనా ప్రమాదం జరిగితే అత్యవసర వైద్యం అందించే విషయంలో ప్రైవేట్ యాజమాన్యం కార్మికులను వదిలేస్తున్నారు. దీంతో ఆ కార్మికులు వేరే పని చేయలేక వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలలో పని చేసే కార్మికులకు ఆరోగ్య భద్రత లేకుండా పోతుంది ఏదైనా అనారోగ్యం వస్తే ఆ రోజు మస్టర్ ఉండదు. దీనివల్ల నెలలో ఎక్కువ పని దినాలు కోల్పోవడం జరుగుతుంది. వేతనం అందకపోయినా వైద్యమైన అందితే కార్మికులకు కొంత మేలు జరుగుతోంది. అలా అలా జరగాలంటే ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించక పోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోతున్నారు. వైద్యంతోపాటు ఆరోగ్య సంరక్షణ కల్పించాలంటే ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఎంతో అవసరం ఉంది నియోజకవర్గంలో పనిచేస్తున్న లక్షల మంది కార్మికులు వారి కుటుంబాలకు ఈఎస్ఐ ఆసుపత్రి అవసరాన్ని కార్మిక




సంఘాలు ప్రజాసంఘాలు స్థానిక ప్రజల అభ్యర్థిస్తున్నారు.

**కార్మికల భద్రత కోసం:**
ప్రైవేట్ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు 21 వేల కంటే తక్కువ వేతనంతో పనిచేస్తున్న వారు ఎక్కువమంది ఉన్నారు.
అలాంటివారికి ఈఎస్ఐ ద్వారా వారికి వారి కుటుంబాలకు సాధారణ చికిత్సలు అత్యవసర సేవలు అందిస్తే కార్మికులకు వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత కలుగుతుంది. సింగరేణి సంస్థలోని ఓబి కంపెనీ, ఎస్ఎంఎస్, సెక్యూరిటీ, సివిల్, తదితర విభాగాలలో సుమారు 2300 మంది కార్మికులు పనిచేస్తున్నారు. బీటీపీఎస్ లో సివిల్ వర్క్స్ సెక్యూరిటీ ఇతర విభాగాలలో సుమారు 550 మంది పని చేస్తున్నారు. అలాగే బారాజల కర్మగారంలో సుమారు 330 మంది కాంటాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు. వాణిజ్య సంస్థలలో ఇతర కంపెనీలో

మిగతా 2లో

## జాతీయ లోక్ అదాలత్ లో 510 కేసులకు పరిష్కారం

### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మొహమ్మద్ గౌస్



**తుంగతుర్తి డిసెంబర్ 21 (జనంసాక్షి) :** తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 510 కేసులు పరిష్కారమయ్యాయని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా అన్నారు, ఇందులో అన్ని కేసులకు సంబంధించిన ఆరు లక్షల 29 వేల ఎనిమిది వందల తొంబై రూపాయలు ప్రభుత్వానికి జమ చేసినట్లు తెలిపారు, సైబర్ నేరగాళ్ల మోసాల్లో ఆరు లక్షల 24 వేల 047 రూపాయలు బాధితులకు అప్పగించినట్లు తెలిపారు

## పెట్రోల్ బంక్ ల్లో ప్రధమ చికిత్స మెడికల్ కిట్ ఉండాలి

### మాచన రఘునందన్



**చండూరు డిసెంబర్ 21 (జనంసాక్షి)** పెట్రోల్ బంక్ ల్లో మెడికల్ కిట్ ఉండాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డి.టీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.ఆదివారం రోజు ఆయన ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.పెట్రోల్ బంక్ లను సేవా భావం తో నిర్వహించాలన్నారు. నాణ్యత , పరిమాణం అంశాలు ఎంత కీలకమో.. ప్రధమ చికిత్స కు అవసరం అయ్యే.. మెడికల్ కిట్ లు కూడా పెట్రోల్ బంక్ ల్లో ఉండాలని స్పష్టం చేశారు. సేవల్లో అలసత్వం,నిర్లక్ష్యం ఏ మాత్రం పనికి రావన్నారు.



## ఉపాధిహామీ పథకంలో గాంధీజీ పేరు తొలగింపు సరికాదు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ జీ రామ్ జీ గా మార్చడం సరికాదని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం ముందు డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ కొత్త బిల్లు కేవలం ఒక పేరు మార్పు మాత్రమే కాదని అన్నారు.కొత్త పథకంలో 60,40 నిష్పత్తిలో నిధులను తెరపైకి తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచాలని చూస్తున్నారని అన్నారు.ఈ నిబంధన వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఇది పేదలకు పని కల్పించే పథకాన్ని దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను ఇప్పుడు వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గా మార్చడం సరికాదన్నారు.గ్రామాలే భారతదేశానికి ఆత్మ అని గాంధీజీ అన్న మాటలే నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో 2005లో ఆనాటి యూపీఎ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ప్రాణం పోసిందన్నారు. అందుకే ఆ పథకానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని పేరు పెట్టారని పేర్కొన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పెద్ద పరిశ్రమలు.. కానీ సరైన వైద్యం లేదు..

సుమారు 2000 మంది కార్మికులు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా సింగరేణి, భద్రాద్రి పవర్ ప్లాంట్, బారాజల కర్మాగారం లాంటి ప్రభుత్వ సంస్థలు ముందడుగు వేయాలి. ప్రతి ఏడాది లాభాలలో కొంత శాతం పరిసర ప్రాంత అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నారు. వాటిలో భాగంగానే ఎంతోమంది ఈ సంస్థలలో పనిచేసే పేద కార్మికుల కోసం వారి కుటుంబాల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ ప్రాంతంలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని కార్మిక కుటుంబాలు కార్మిక సంఘాలు కోరుతున్నారు.

**ఆరోగ్య సేవలకు పెద్ద లోటు:**

ప్రస్తుతం సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ లకు ఈఎస్ఐ సౌకర్యాన్ని వర్తింపజేయాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ స్థిరంగా ఆసుపత్రి లేకపోవడం ఆరోగ్య సేవలకు పెద్ద లోటుగా మారుతోంది. కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ఏరియాలో కాంటాక్ట్ కార్మికులు ఎంతోమంది పనిచేస్తున్నారు. అలాగే ఇతర ప్రైవేట్ కంపెనీలలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఏర్పాటు చేసిన అవి కేవలం ఔషధాల పంపిణీ మాత్రమే చేస్తున్నాయి. అత్యవసర వైద్యం అందుబాటులో లేకపోవడం వల్ల ఎంతోమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొంతమంది అంగవైకల్యంతో మిగిలిపోతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాగ్నస్టిక్స్, స్కానింగ్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ఎంతోమంది కార్మికులు నిరాశకు గురవుతున్నారు. ప్రధానంగా కార్మికులు పనిచేసే చోట వాహన ప్రమాదం వల్ల ఎముకల సమస్య, దుమ్ము ధూళి కలుషితమైన గాలి నీరు తీసుకోవడంతో శ్వాస కోశ ,గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉండటం వల్ల ఎముకలు ఊపిరితిత్తులు గుండె సంబంధిత జబ్బులకు అందుబాటులోకి తీసుకొస్తే కార్మికులకు కొంత మేలు జరుగుతోంది. లక్షల్లో కార్మికులు ఉన్నప్పటికీ అత్యవసర వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది.

**కార్మికల కుటుంబాలకు ఊరట:**

ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉండటం వల్ల దుమ్ము ధూళి కలుషితమై కార్మికులకు కార్మిక కుటుంబాలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం వల్ల కార్మికులు వారి కుటుంబాలకు ప్రమాదకరమైన జబ్బుల నుంచి విముక్తి కలుగుతుంది. కార్మికులు అనారోగ్యానికి గురైన వైద్యంతో పాటు కొంత వేతనం అందుతోంది. కార్మికులకు ఆరోగ్యంతో పాటు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది ఎక్కువ మంది కార్మికులు ఉన్న ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కార్మికులకు లాభదాయకం. పరిశ్రమ యాజమాన్యాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నిర్మాణం చేపట్టాలి.



**– గడ్డం వెంకటేశ్వర్లు ఏఐటియుసి నాయకులు -మణుగూరు.**

# ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక..

## అధ్యక్షులుగా అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి

**భద్రాచలం డిసెంబర్ 21 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని ఆదివారం భద్రాచలంలోని రెడ్డి భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ అధ్యక్షతన ఎన్నికల నిర్వహణ కమిటీ అబ్రహం, మునికేశవ్ లు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి (జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం), ఎస్ వి కిషోర్ (దివ్య హైస్కూల్ భద్రాచలం), ట్రెజరర్ గా సాని కొమ్ము చైతన్య (ప్రగతి విద్యానికేతన్ సారపాక) లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాగంటి ప్రసాద్ బాబు (ఎల్ ఎఫ్ స్కూల్ భద్రాచలం), ముఖ్య సలహాదారుగా పలివెల రవికుమార్ (శ్రీ కోమల హైస్కూల్ భద్రాచలం)



ఉపాధ్యక్షులుగా బి నాగేశ్వరరావు (బ్రిలియంట్ హై స్కూల్ సారపాక), ఎం శశిధర్ రెడ్డి (ఎమ్మెస్సార్ పబ్లిక్ స్కూల్ సారపాక), ఆర్ గౌరీ శంకర్ (శాంతినికేతన్ చర్ల), జాయింట్ సెక్రటరీగా ఆశిక్ లైక్ పాషా (న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపహాడ్), జయ మనికంఠ (గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం) కార్యవర్గ సభ్యులుగా పి సురేష్ (సమత స్కూల్ భద్రాచలం), లిఖిత (సరస్వతీ విద్యాలయం తేగడ) లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగినేని ప్రోలు రెడ్డిపాలెం శాంతి విద్యానికేతన్ కరెస్పాండెంట్ గొడపర్తి రాంబాబు, కరస్పాండెంట్స్ కోటిరెడ్డి, శ్రీనివాస్, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## ఘనంగా ప్రతిభ జూనియర్ కళాశాల 17వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యంబాబు, కరస్పాండెంట్ కె.వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ప్రతిభ జూనియర్ కళాశాల 17వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరి జీవితాన్ని మలుపు తిప్పే కళాశాల స్థాయి చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ప్రస్తుత సమాజంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చునని చెప్పారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాలతో పాటు వివిధ ఎంట్రెన్స్ టెస్టులలో కూడా జాతీయ, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల స్టేట్ ర్యాంకర్లను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 21 (జనంసాక్షి):**



ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి పేర్కొన్నారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ శ్రీరామ్ నగర్ 28 వ వార్డులో గల కల్వర్ట్ కు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పలు అభివృద్ధి పనులకోసం శంకుస్థాపన చేయనున్న గద్దె నిర్మాణానికి స్థల పరిశీలనలో భాగంగా మున్సిపల్ ఏఈ తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏదులాపురం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక నిధులు కేటాయిస్తూన్నా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ ,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, ఎండి హుస్సేన్, సుంకర రమేష్, కిరణ్, శివలింగం, మోహన్ రావు, వీరయ్య, వీరన్న, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన



**టేకులపల్లి, డిసెంబర్ 21(జనంసాక్షి):**

మాత్మ గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టం పేరును బిజెపి ప్రభుత్వం మార్చే కుట్ర ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తూ, అందులో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య దేవ నాయక్ ఆధ్వర్యంలో బోడు రోడ్డు సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోరం సురేందర్, ఈది గణేష్,తాజా మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుపట్ల సర్పంచ్ దంపతులను సన్మానించిన ప్రముఖ న్యాయవాది

**కల్లూరు డిసెంబర్ 21(జనంసాక్షి)**





డిసెంబర్ 17వ తేదీన మూడో విడతలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో చంద్రుపట్ల గ్రామ పంచాయతి సర్పంచుగా ఘన విజయం సాధించిన కాటంనేని విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు దంపతులను ఖమ్మం జిల్లా ప్రముఖ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాటమనేని రమేష్ తన స్వగ్రామమైన చంద్రు పట్ల లో ఆయన స్వగృహమునందు ఆదివారం శాలువాలతోఘనంగా సన్మానించారు, అదేవిధంగా ఉపసర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ, వార్డు సభ్యులు వల్లభనేని రవి, నరసింహారావు లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు .పరిపాలనలో న్యాయపరమైన సందేశాలు ఉంటే తను సహకరిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లభనేని భాస్కరరావు, వల్లభనేని శ్రీను, దొడ్డ పూనేని రవి, కొమ్మినేని.రాము తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం మానసిక ప్రశాంతతకు మార్గం

**చౌటుప్పల్, డిసెంబర్ 21(జనంసాక్షి)**

ధ్యానం మానసిక దృఢత్వానికి, ప్రశాంతతకు మార్గమని యోగా గురువులు పల్చం పాపయ్య గౌడ్, ఎర్ర ఉపేందర్ లు అన్నారు. సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో ఆదివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామస్తులు, యువకులు,యోగా సాధకులు పాల్గొని 30 నిమిషాల పాటు సామూహిక ధ్యానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ధ్యానం చేయడం వల్ల మెదడు చురుగ్గా పని చేస్తుందని, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగు తుందని తెలిపారు. విద్యార్థులు రోజుకు కనీసం 15 నిమిషాల పాటు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెరిగి చదువులో రాణించవచ్చని సూచించారు. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుందని




తెలిపారు.ఈ కార్యక్రమంలో పున్న వసంత, జిల్లా బిక్షపతి, రాచకొండ నరసింహ గౌడ్, రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బూడిద రమేష్, కృష్ణవేణి, గోవర్ధన్, శివ, పుణ్యవతి,మోక్షిత,రక్షితతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను

## నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**ఆత్మకూర్ ఎస్ డిసెంబర్ 21(జనంసాక్షి) :**

దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలు, కూలీలు,మహిళలకుచట్టబద్ధంగా లభిస్తున్న ఓఔఖీఇఉం పనిహక్కును మోదీ ప్రభుత్వం నెమ్మదిగా ఖాళీ చేస్తూ కొత్త బిల్లును తీసుకురావడం చూస్తే ఇప్పుడు ఉన్న ఓఔఖీఇఉం పథకం ను నిర్వీర్యం చేయడమే అని జిల్లా కాంగ్రెస్ నాయకులు బద్ధం ప్రవీణ్ రెడ్డి అన్నారు. కొత్త బిల్లుతో పని అడిగితే ఇవ్వాల్సిన చట్టబద్ధ హక్కు. డిమాండ్ ఆధారిత ఉపాధిని రద్దు చేసి, బడ్జెట్ పరిమితుల పేరుతో పేదల పనిహక్కుపై కత్తి పెట్టారన్నారు. ఈ బిల్లుతో కేంద్రం బాధ్యత నుంచి తప్పుకొని రాష్ట్రాలపై ఆర్థిక భారం నెట్టబడుతుందని అన్నారు. గ్రామీణ నిరుద్యోగం పెరిగి, మహిళల జీవన భద్రత దెబ్బతింటుందని అన్నారు. ఇది సంస్కరణ కాదు హక్కుల హరణం,ఇది అభివృద్ధి కాదు పేదల ప్రజలపై దాడి అని ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్, రామారావు, ఉపేందర్ చెరుకుపల్లి, మహేశ్వరరావు, నాగేంద్రబాబు, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో పైళ్ల శేఖర్ రెడ్డి టీజర్ మాత్రమే చూపించారు

### బిఆర్ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షులు చింతకింది కిరణ్



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21 (జనం సాక్షి):**

సర్పంచ్ ఎన్నికల్లో పైళ్ల శేఖర్ రెడ్డి టీజర్ మాత్రమే చూపించారని, ముందున్నది పూర్తి సినిమా అని బిఆర్ఎస్ భువనగిరి నియోజకవర్గ యువజన విభాగం మాజీ అధ్యక్షులు చింతకింది కిరణ్ అన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారంటీల అమలు కనిపించడం లేదని విమర్శించారు. ముఖ్యంగా చేనేత రుణమాఫీ విషయంలో 14 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## జోగులాంబ అమ్మవారికి పోచంపల్లి పట్టు వస్త్రాలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21 (జనంసాక్షి):**

అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారికి, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి దేవేరులకు పట్టు వస్త్రాల సమర్పణ కోసం శ్రీ పుండరీక భక్త సేవ సమాజం ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లిలో మగ్గం పైన పట్టు వస్త్రాలను దీక్ష, నియమాలతో నెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి, స్వామివారి పట్టు వస్త్రాలు, సారెను డిసెంబర్ 22న సమర్పించనున్నట్లు అధ్యక్షులు చిట్టిమల్ల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ పుండరీక భక్త సేవా సమాజం ఉపాధ్యక్షులు బిట్ల చంద్రశేఖర్, సభ్యులు ఆడెపు ఎల్లమ్మ, ఇంజమూరి జానకి రాములు, గర్దాస్ నరసింహ, రచ్చ అంజయ్య, పాండాల మహేశ్వర్,యాదగిరి, సత్యనారాయణ, మధు, నరసింహ,వనజ,సిద్ధమ్మ, భాగ్యలక్ష్మి,లలిత, సువర్ణ, జ్యోతి, గీత, వసంత, అన్నపూర్ణ, విజయలక్ష్మి, పాల్గొన్నారు.



# క్రమశిక్షణకు మారుపేరు జనసేవాదళ్

**❑ సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు.. ❑ ఏక్ దో ఏక్ అంటూ కదం తొక్కిన కామ్రేడ్స్.. ❑ ఉత్సాహంగా సాగిన రెండవ దశ శిక్షణ శిబిరం..**



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 21(జనంసాక్షి) :**

యువతలో రాజకీయ సైదాంతిక క్రమశిక్షణకు మారుపేరు జన సేవాదళ్ అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురంలోని ఓపెన్ గ్రౌండ్లో రెండవ దశ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు ఏఐవైఎఫ్ జెండాను ఆ సంఘం జిల్లా కార్యదర్శి ననాబాల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగం, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... యువతలో రాజకీయ క్రమశిక్షణ కోసం చంద్ర రాజేశ్వరరావు జన సేవాదళ్ కు శ్రీకారం చుట్టారన్నారు. నాటి నుంచి యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరివర్తన, సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి దోహద పడిందన్నారు. జనాభాలో సగానికి పైగా కలిగిన యువత పాలక వర్గాల తీరుతో నైరాశ్యానికి గురవుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగాల కల్పనలో పాలకులు విఫలం కావడంతో యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైతన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు. నిరుద్యోగం పెరిగిన నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఐదువేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తుమన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జన సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల ఐలయ్య ఇన్స్పెక్టర్గా శిక్షణ ఇచ్చారు. .ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్, మామిడాల కిరణ్ ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, సిపిఐ రూరల్ మండల కన్వీనర్ దండి రంగరావు, సిపిఐ ఖమ్మం రూరల్ మండలం నాయకులు వెన్నం భాస్కర్ మిడకంటి పెద్ద వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మామిడి శంకర్ రెడ్డి, 31వ డివిజన్ కార్యదర్శి దొంతగని వెంకన్న, మండల నాయకులు గణపరపు వీరన్న, రైతు సంఘం సీనియర్ నాయకులు మామిండ్ల నిరంజన్ రెడ్డి,మండల నాయకులు పొన్నెకంటి రామకృష్ణ సిపిఐ సీనియర్ ఏఐవైఎఫ్ నాయకులు దొంతగాని ఉపేందర్, మండల ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి, రెడ్డబోయిన వెంకటేష్, దండి రమేష్ ఏఐవైఎఫ్ మండల నాయకులు, మెల్లెచెరువు రవి,ఎఐటియుసి జిల్లా నాయకులు మెల్లెచెరువు గురవయ్య, ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు వెంపటి రాము మేళ్ళచెరువు సాయి ఏఐవైఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ?

## నేడు పదవి బాధ్యతలను స్వీకరించనున్న కొత్త సర్పంచులు

### కొత్త సర్పంచులకు స్వాగతం పలకనున్న గ్రామ సమస్యలు

**కనగల్, డిసెంబర్ 21 (జనంసాక్షి)**




మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు నేడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన ఎంపీడీవో కార్యాలయ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఈ నెల 11న నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేయుటకు ఆయా గ్రామపంచాయతీలు అన్ని ఏర్పాట్లతో ముస్తాబ్ అయినాయి. 31 గ్రామపంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ ల వివరాలు ఇలా ఉన్నాయి అమ్మ గూడ కొండ రవళి, బాబాసాహెబ్ గూడెం గోగు గోవర్ధన్ రెడ్డి, బచ్చన్న గూడెం ఎడ్ల లిఖిత, బోయన పల్లి వంపు నాగమణి, బుడమర్లపల్లి కారింగ్ జానయ్య, చర్ల గౌరారం చిలక రాజు సునీత, చెట్ల చెన్నారం రావుల మల్లేష్, చిన్న మాదారం మలికంటి సుజాత, ధర్వేశిపురం రాయల శేఖర్, దోరేపల్లి బక్క ఎల్లమ్మ, జి యడవల్లి పర్సనబోయిన వెంకటేశం, ఇరుగంటిపల్లి నామిరెడ్డి నరేందర్ రెడ్డి, ఇస్లాం నగర్ బోయపల్లి అనూష, జంగమయ్య గూడెం నల్లబోతు నిర్మల, కనగల్ నర్సింగ్ మురళీధర్, కురంపల్లి ఓర్సు పెంటయ్య, లచ్చు గూడెం కన్నెబోయిన సైదయ్య, లింగాలగూడెం కది రే సైదులు, ఎం గౌరారం ఊరే లింగయ్య, మారుతినేనిగూడెం కుంటి గొర్ల ప్రమీల, పగిడిమర్రి నాగవెల్లి నాగమణి, పర్వతగిరి నెలగొం ద ముత్తయ్య, పొనుగోడు పులకరం అండాలు, రామచంద్రాపురం అందుగుల సువర్ణ, రేగట్టే భారత కవిత, ఎస్ లింగోటం పోచమల్ల సురేష్, శాబ్దుల్లాపురం తంగిరాల అంతయ్య, తేల కంటి గూడెం బైరు నాగమణి, తిమ్మన్నగూడెం మర్రి రాజేశ్వరి, తురకపల్లి కటికనేని నళిని, వేమిరెడ్డిగూడెం ఏమి రెడ్డి భూపాల్ రెడ్డి సర్పంచులు గా బాధ్యతలు స్వీకరించటం తో పటు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ సభలను నిర్వహించి ప్రజల ఆమోదం మేరకే సమస్యలను పరిష్కరిస్తామని, పారదర్శకమైన పాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా సర్పంచులు ప్రమాణ పూర్వకంగా పేర్కొన్నారు. గ్రామాల సమిష్టి అభివృద్ధి ధ్యేయంగా అందర్నీ కలుపుకొని పనిచే సి అభివృద్ధి బాటలో నిలుపుతామని తెలియజేశారు కొత్త సర్పంచ్ల పాలనకు గ్రామ సమస్యలు తోరణాలుగా స్వాగతం పలకనున్నాయి.

# నేడు నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం

### కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు




**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 21, (జనంసాక్షి):** అన్నపురెడ్డిపల్లి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి కావడంతో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు నేడు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవడంతో నిరాదరణ కు గురైన గ్రామపంచాయతీ భవనాలకు శనివారం నుంచి కార్యదర్శులు మరమ్మత్తు లు, రంగులు వేసే పనులు చేపట్టారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగతా గ్రామ పంచాయతీ లలో ఎన్నికలునిర్వహించగా, మొత్తం 10 మంది నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. కొత్త పాలకవర్గాలు కొలువుదీరేందుకు అవసర మైన ఏర్పాట్లు గ్రామపంచాయతీ స్థాయిలో పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించక పోయి నప్పటికీ, గ్రామపంచాయతీల జనరల్ ఫండ్స్ ద్వారా భవనాలకు రంగులు వేయడం, కిటికీలు, తలుపులకు మరమ్మత్తులు చేయడంతో పాటు విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నారు. గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ సీటుతో పాటు వార్డు సభ్యులకు కొత్త కుర్చీలు కూడా సమకూర్చారు.గత రెండేళ్లుగా గ్రామపంచాయతీల్లో సర్పంచులు లేకపోవడంతో గ్రామాల్లో ఆ లోటు స్పష్టంగా కనిపించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుగు తాయా అని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, రాజకీయ పార్టీ నాయకులు ఆసక్తిగా ఎదురుచూశారు. ఈ రెండు ఏండ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ గ్రామాల్లో ప్రధానమైన ఓట్ల పండగ ముగిసింది. నూతనంగా ఏర్పడుతున్న పాలకవర్గాలు గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, కాల్వలు, వ్యవసాయ బావులు, చెరువుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కొత్త సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ పంచాయతీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## భగవద్గీత టెస్టులో జిల్లా స్థాయి బహుమతులు సాధించిన లక్ష్య స్కూల్

**పెనుబల్లి, డిసెంబర్ 21(జనంసాక్షి)**
ఖమ్మం జిల్లాలో ఆదివారం విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యం లో నిర్వహించిన జిల్లాస్థాయి భగవద్గీత పోటీలో పెనుబల్లి మండలం వీఎం బంజర్ లక్ష్య స్కూల్ జిల్లా స్థాయి ద్వితియ, తృతీయబహుమతులు సాధించింది, విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన ఈ టెస్టులో జిల్లాలోని పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు, ఈ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన లక్ష్యస్కూల్ విద్యార్థులు సి హెచ్ తపస్వి జిల్లాస్థాయి ద్వితియ బహుమతి సాధించగా, తృతీయ బహుమతిని టి. ప్రియా కృతిక, పి.భవ్య మహాలక్ష్మి సాధించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ పాలగాని ఈశ్వర్, స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు. ఖమ్మంలో జరిగిన రామాయణం,భగవద్గీత పోటీ నిర్వహణ కార్యక్రమంలో పెనుబల్లి గ్రామానికి చెందిన విశ్వహిందూ పరిషత్ బాధ్యులుగోదా శ్రీనివాసరావు, నాయుడు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రామాయణం టెస్టులో జిల్లా స్థాయి ప్రధమ బహుమతి సాధించిన అరుణో దయస్కూల్

**పెనుబల్లి, డిసెంబర్ 21 (జనంసాక్షి):**
ఖమ్మంజిల్లాలోఆదివారం విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రామాయణం గ్రాండ్ టెస్ట్ లో పెనుబల్లి మండలం వీఎం బంజర్ అరుణోదయ మెరిట్ స్కూల్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించింది, విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన ఈ టెస్టులో జిల్లాలోని పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు, ఈ టెస్ట్ లో అరుణోదయ స్కూల్ విద్యార్థిని వీఎం బజర్ గ్రామానికి చెందిన వంగా సురేష్(చిన్నపండు) కుమార్తె ఆశ్రిత జిల్లాస్థాయి ప్రథమ బహుమతి సాధించింది, ఈ సందర్భంగా చిన్నారి ఆశ్రితకు పాఠశాల కరస్పాండెంట్ శంకర్ స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఘనంగా సత్కరించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, డిసెంబర్ 20,( జనంసాక్షి)**
మిర్యాలగూడ నియోజకవర్గ పరిధి లో పలు మండలాలలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన పలు గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఘనంగా సత్కరించారు. దామరచర్ల మండలంలో గాంధీ నగర్, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల, మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా, భల్లు నాయక్ తండ గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలకవర్గానికి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి. యూసుఫ్, ఆంగోతు హాతిరాంనాయక్ ,ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవియా నాయక్, కొత్త మర్రెడ్డి ,కుర్ర శ్రీను నాయక్, సైదులు రెడ్డి,కుర్ర కాంతి కృష్ణ కాంత్ నాయక్ ,మాలావత్ రవీందర్ నాయక్ పెరుమాళ్ళ శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు, ధనావత్ ప్రకాష్ నాయక్, కనిగిరి శ్రీనివాస్, ఊట్కూరి లింగారెడ్డి,సచిన్ నాయక్, రమావత్ వినోద్ నాయక్, గుండా సీతారాములు , రమేష్ నాయక్, అనిల్ నాయక్, బుజ్జి బాబు నాయక్, గూగులోతు కిషన్ నాయక్, నాగు నాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టేకులపల్లి, డిసెంబర్ 21(జనంసాక్షి):**
మండల కేంద్రంలోనీ బోడు రోడ్డు సెంటర్లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు భూక్య బాలాజీ, అంతోటి రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,పాలు,బ్రెడ్లు పంపిణీ చేశారు. బోడ్ రోడ్ సెంటర్లో వృద్ధులకు, బాలింతలకు పండ్లు,బ్రెడ్లు అందించారు. వేడుకల్లో జగన్ వీరాభిమానులు అంతోటి రాకేష్,అజయ్, బోడ నాగి,కాలే అభినయ్, బానోత్ రామస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు మార్పు

### నిరసన వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 21 (జనంసాక్షి):** అన్నపురెడ్డిపల్లి : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించే ఆలోచనలు ఉన్నారని రాహుల్ గాంధీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వమైన రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వరావుపేట శాసనసభ సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు ఆదివారం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాన సెంటర్లో మహాత్మా గాంధీకి, అంబేద్కర్ కి పూలమాలవేసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ వంటెద్దు పోకడ పోతున్నారని ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తీయాలని ఆలోచన చేస్తున్నారని ఇలా చేయడం వలన ప్రజలు త్వరలో మోడీ కి తగు బుద్ధి చెబుతారని దేశం కోసం తను చేసిన పోరాటం మోడీ గుర్తుంచుకోవాలని అలాగే పేరు తొలగించవద్దు నిధులను తగ్గించవద్దని గాంధీ పేరును తీయడం కోసం కేంద్రం అనేక రకాలుగా ప్రయత్నం చేస్తుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకట్, వేముల రమణ, మండల యూత్ ప్రెసిడెంట్ వేముల నరేష్, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి చైర్మన్ మల్లెల నరసింహారావు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా పూజలు



**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 21 (జనంసాక్షి):** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో మూడవరోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, శ్రీకృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి, సేవా కాలం, ఆరిగింపు, మంగళ శాసనం, పాసురు తాత్పర్యం, పల్లకి సేవ, తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్ ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, యరగాని పూర్ణ, యరగాని నాగరాజు, యరగాని నరేష్, సతీష్, వెంకట సత్యనారాయణ, ఎం లక్ష్మి, పుష్పలత, అరుణమ్మ, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉపసర్పంచ్ సన్మాన కార్యక్రమం

## వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ



**చర్ల జనంసాక్షి :**
వాడ బలిజ సేవా సంఘం మాజీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చింతూరు వెంకటరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య మాట్లాడుతూ మన వాడబలిజ కులం తరపున ఎన్నిక కాబడిన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఎన్నికైనా అభ్యర్థులను రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదివారం చర్ల మండలం కొత్తపల్లి గ్రామం మరియు మొగలపల్లి గొనీపల్లి తదితర గెలుపొందిన సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వాడబలిజ సేవా సంఘం నాయకత్వం వారి ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఈ ఐక్యతను కొనసాగించాలని రాబోయే ఎన్నికలను జడ్పిటిసి ఎంపిటిసి లను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అవకాశం ఉన్నచోట పొత్తులు పెట్టుకొని లేని చోట మన ఐక్యతను చాటి ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ గౌరవ అధ్యక్షులు చింతూరు వెంకటరావు,ముఖ్యసలహాదారి తోట మల్లికార్జునరావు, వాజేడు మండలం అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, చర్ల మండల అధ్యక్షులు ఎర్రావుల ప్రేమ్, కొత్తపల్లి ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, గార శిరీష, బద్ది కావేరి, గొర్ల వెంకట వరలక్ష్మి, తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు వస్తుపుల సాయి కిరణ్



**భువనగిరి, డిసెంబర్ 21 (జనంసాక్షి)**
అర్బన్ కాలనీ 15వ వార్డులో షేకినా గ్లోరీ చర్చిలో ధనరాజ్ పాస్టర్ నిర్వహించిన సెమి క్రిస్మస్ ప్రోగ్రాంలో కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు వస్తుపుల సాయికిరణ్ ఆధ్వర్యంలో పేదవారికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరు క్రిస్మస్ పండుగ ను సంతోషం జరుపుకోవాలని అని తెలిపారు. భగవంతుని ఆశీస్సులు భువనగిరి ప్రజలు పై ఉండాలి అని ప్రత్యేక ప్రార్ధన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం చర్చ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

# నాగార్జున స్కూల్ కు బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

**రామన్నపేట, డిసెంబర్ 21 (జనంసాక్షి):**
గ్లోబల్ ట్రింప్ ఫౌండేషన్ – బెంగుళూరు ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ – 2025 కార్యక్రమంలో నాగార్జున స్కూల్ – బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు పొందడం జరిగిందని స్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ నకిరేకంటి నాగరాజు తెలిపారు. ఈ అవార్డును సీఆర్పీఎఫ్ డి ఐ జి పి బెంగుళూరు ఏ.పద్మ కుమార్ చేతుల మీదగా నాగార్జున స్కూల్ కరస్పాండంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి , ప్రిన్సిపాల్ ఎన్ రేఖ అందుకున్నారు. ఈ అవార్డు పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.




# కొలువుతీరనున్న గ్రామపంచాయతీలు

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 21 (జనంసాక్షి):**
మండలం లోని శ్రీనివాసపురం, అమరవరం, అంజలీపురం, లింగగిరి సీతారాంపురం, లక్కవరం, వేపల సింగారం, గోపాలపురం, బూరుగడ్డ, కరక్కాయలగూడెం, మర్రిగూడెం పదకొండు గ్రామ పంచాయతీలకు నేటినుంచి కొలువు తీరనున్నాయి. ఇదిలా ఉండగా 1994 వరకు ఉమ్మడి గ్రామ పంచాయతీలుగా లింగగిరి, సీతారాంపురం, శ్రీనివాసపురం ఉన్నాయి.1995లో నూతన గ్రామ పంచాయతీ గా శ్రీనివాసపురం ఆవిర్భవించింది. నాటి 1995 నుండి 2001 వరకు తొలి గ్రామ సర్పంచ్ గా తంగెళ్ల వెంకటచంద్ర, (సిపిఎం) 2001 నుండి 2006 వరకు చావా వీరభద్రరావు, (సిపిఎం)2006 నుండి 2011వరకు మేదర లక్ష్మి యలమంద (టిడిపి),2013 నుండి 2018 వరకు నలమల ఝాన్సీ మురళి, (సిపిఎం)2019నుండి 2024వరకు పత్తిపాటి రమ్య నాగరాజు (బిఆర్ఎస్), (2025) నేటి నుండి కట్టా శ్రీనివాసరావు (ఇండిపెండెంట్) సర్పంచిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. మండలంలో కొలువుతీరనున్న నూతన సర్పంచులు శ్రీనివాసపురం, కట్టా శ్రీనివాసరావు, అమరవరం కర్నాటి శిరిష వీరనాగిరెడ్డి, అంజలీపురం గోలి శ్రీనివాస్, లింగగిరి మేడి సునీత రమణ, సీతారాంపురం అద్దంకి సైదేశ్వర రావు, లక్కవరం గౌవిని లింగస్వామి, వేపల సింగారం చక్కెర సైదమ్మ వీరారెడ్డి, గోపాలపురం నందిగామ శ్రీను,బూరుగడ్డ యరగాని రాధా నాగరాజు, కరక్కాయలగూడెం మచ్చా వెంకటేశ్వర్లు, మర్రిగూడెం షేక్ నజియా భాష నేడు కొలువు తీరనున్నారు.



# న్యాయ ఫలాలు బాధితులకు అందేలా చూడాలి



**హుజూర్ నగర్, డిసెంబర్ 21 (జనంసాక్షి):**
న్యాయాన్ని కోరుకుంటూ కోర్టులను ఆశ్రయించిన బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి రాధాకృష్ణ చౌహన్ న్యాయవాదులను కోరారు. ఆదివారం స్థానిక జిల్లా కోర్టు హాల్ నందు జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ యువ న్యాయవాదులు అనునిత్యం అధునాతన న్యాయ గ్రంథాలను, న్యాయ శాస్త్రాలను, ఉన్నత న్యాయస్థానాలు వెలువరించే తీర్పులను నిరంతరం చదువుతూ న్యాయ విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. హుజూర్ నగర్ కోర్టులో తను అతి కొద్ది కాలం పాటే పని చేసినప్పటికీ న్యాయవాదులు నాకు సహకరించిన తీరు ఈ ప్రాంత వాతావరణం ఎన్నటికీ మర్చిపోలేను అన్నారు. తన విధి నిర్వహణలో భాగంగా ఏదైనా సందర్భంలో కఠినంగా వ్యవహరించినట్లయితే అది వృత్తిపరమైన చర్య తప్ప వ్యక్తిగతం కాదన్నారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు మాట్లాడుతూ తమకు ఉద్యోగ పరంగా ఏదైనా సందేహం ఏర్పడినప్పుడు అదనపు జిల్లా న్యాయమూర్తి చేత నివృత్తి చేసుకునే వారమని ఉద్యోగ పరంగా వారు మాకు అనేక రకాలుగా సహకరించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తి కొద్ది కాలం పాటే ఇక్కడ పనిచేసినప్పటికీ తమలో ఒకడిగా మిళితమై పోయారని ప్రస్తుతం అతనిని వదిలి పెట్టుకోవడం తమకు ఇబ్బందిగా మారిందన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా త్వరలోనే పదోన్నతి పొంది తిరిగి తమ జిల్లాకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అదనపు జిల్లా న్యాయమూర్తి దంపతులు రాధాకృష్ణ చౌహన్, డాక్టర్ జ్యోతి లను పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు రవికుమార్, ధూళిపాల శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, శ్రీవల్లి, కొట్టు సురేష్, శ్రీను నాయక్, వెంకటేష్ నాయక్, శంకర్ నాయక్, చక్రాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, మద్దుల నాగేశ్వరరావు, రామినేని వెంకటేష్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి, ఎమ్మెస్ రాఘవరావు, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, దీపిక, సంధ్య, కుక్కడపు నరసింహారావు, ఒట్టికూటి అంజయ్య, అడవి రాముడు, బుడగ నరేష్, సైదా హుస్సేన్, చిట్టి పోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయి వసూళ్లకు విన్నూత్న ఆఫర్

## చండూరు టౌన్ లైన్ మాన్ షరీఫ్ పాషా

**చండూరు డిసెంబర్ 21 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సంబంధించి ఇంటి బకాయి బిల్లులకు మరియు దుకాణపుల బకాయి బిల్లులకు వినూత్న ఆఫర్ ప్రకటించాడు చండూరు టౌన్ లైన్ మాన్ యం.డి.షరీఫ్ పాష. ఈ సంవత్సరం డిసెంబర్ నెల వరకు ఉన్న గృహ మరియు వాణిజ్య కరెంటు బకాయి బిల్లులు పూర్తిగా చెల్లిస్తే విద్యుత్ వినియోగదారుల అవసర నిమిత్తం వారికి ఒరిజినల్ టపారియా టెస్టర్ ఇవ్వబడుతుందని ఇట్టి అవకాశం డిసెంబర్ 30 వ తేదీ వరకే ఉంటుందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇట్టి వినూత్న ఆఫర్ ను ప్రకటించినందుకు వినియోగదారులు ఆయనను ప్రశంసిస్తున్నారు.అలాగే ప్రతి నెల గృహ మరియు వాణిజ్య సంస్థలు గడువు తేది లోపల కరెంటు బిల్లులు చెల్లించాలని లేనిచో అపరాధ రుసుము విధించి ఎట్టి సమాచారం లేకుండా నే విద్యుత్ కనెక్షన్ ను తొలగించబడుతుందని ఆయన అన్నారు.



# సర్పంచ్ అను నేను..



- కొలువుదీరనున్న గ్రామపంచాయతీల నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు నేడే గ్రామపంచాయతీల పాలకవర్గం ప్రమాణ స్వీకారం..
- ఈ రోజే మొదటి సమావేశం..

రెండు ఏండ్ల ఎదురుచూపుకు ముగింపు..

- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**చండూరు డిసెంబర్ 21 (జనంసాక్షి)**
నేడు చండూరు మండలో 19 గ్రామపంచాయతీల పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చండూరు మండలంలో 19 గ్రామ పంచాయతీ లకు గాను ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా 18 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. దీంతో ఎన్నుకోబడ్డ 19 మంది నూతన సర్పంచ్ లు,ఉపసర్పంచులు,166 మంది వార్డు నెంబర్లు ప్రమాణస్వీకారం చేయనున్నారు. గ్రామాల్లో నూతన పాలకవర్గం కొలువుతీరడానికి ముహూర్తం ఖరారు అయింది. నేడు గ్రామాల్లో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయ నుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీలు ముస్తాబై నాయి. రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీలలో నూతన శోభ సంతరింపుకుంది. చండూరు మండలంలో 19 సర్పంచులు, ఉప సర్పంచులు, 166 వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్తపాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి మొదటి సమావేశం నిర్వహించనున్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తీర్మానాలు ఆమోదించనున్నారు.

**గ్రామాలలో ఉత్కంఠ భరితమైన ఎన్నికల సంగ్రామం**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో చండూరు మండల వ్యాప్తంగా చాలా గ్రామాలలో ఉత్కంఠ భరితమైన ఎన్నికల సంగ్రామం జరిగింది. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ పార్టీ మధ్య ఎన్నికల సంగ్రామం కొనసాగిందని చెప్పవచ్చు. అయితే ఈసారి జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీల నుంచి నూతన వ్యక్తులు కూడ పోటీలో నిలిచారు. కొన్ని గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ ఇబ్బంది కూడా ఎదురైంది. మొత్తానికి రెండు ప్రధాన పార్టీల మధ్య బలమైన పోటీ జరిగింది. విజయం సాధించిన సర్పంచులు గ్రామాభివృద్ధికి ప్రధానంగా కృషి చేస్తామని ప్రమాణం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు పార్టీ శ్రేణులకు, నాయకులకు ఉపయోగపడుతా యని భావిస్తున్నారు. సర్పంచులు, ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు కలిసి ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తీర్మానాలు ఆమోదించనున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

**రెండు ఏండ్ల ఎదురుచూపుకు ముగింపు.... హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లు లేకపోవ డంతో గ్రామాల్లో ఆ లోటు స్పష్టంగా తెలిసింది. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రాజకీయ పార్టీ నాయకులు వేచి చూశారు. అయితే ఈ రెండు ఏండ్ల ఎదురుచూపు తరువాత గ్రామాల్లో ప్రధానమైన ఓట్ల పండగకు తెరపడింది. ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించక పోయినప్పటికీ గ్రామపంచాయతీల్లోని జనరల్ ఫండ్స్ ద్వారా భవనాలకు రంగులు వేయడం, కిటికీలు, తలుపులకు మరమ్మతు చేస్తున్నారు. విద్యుత్ లైట్లు, ఫ్యాన్లను ఫర్నిచర్ ను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ సీటుతో పాటు వార్డు సభ్యులకు కొత్త కుర్చీలు, ఏర్పాటుచేశారు. నూతనంగా ఏర్పాటు అవుతున్న పాలకవర్గంపై గ్రామాలలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, కాల్వలు, వ్యవసాయ బావులు, చెరువుల అభివృద్ధి లాంటి మౌలిక సదుపాయాల అంశాలపై దృష్టి సాధించాల్సి ఉంది. కొత్త సర్పంచులు, ఉపసర్పంచులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పనిచేయాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఖమ్మం టిడిపి కార్యాలయం పై దాడికి ఖండన

**తేకులపల్లి, డిసెంబర్ 21(జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయం పై వైసీపీ శ్రేణులు దాడి చేయడం హేయమైన చర్య అని తేకులపల్లి మండల టిడిపి నాయకులు ఖండించారు. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ర్యాలీగా వెళ్తున్న వైసీపీ శ్రేణులు, టిడిపి జిల్లా కార్యాలయంలో చొరబడి ధ్వంసం చేయడం, వాచ్మెన్ పై దాడి చేయడం, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని, వారిపై చర్యలు తీసుకోవాలని మండల టిడిపి సీనియర్ నాయకులు గుడిపూడి మోహన్ రావు, గజ్జల రామ్ శేఖర్, గోరంట్ల రవికుమార్, నాగేశ్వరరావు, శంకర్ తదితరులు కోరారు.

### మనస్సును, బుద్ధిని శుద్ధి చేసుకోవడానికి

## ధ్యానం ఎంతో ముఖ్యం

**స్ఫూర్తి కుటుంబ ట్రస్ట్ సభ్యులు**



**నేరేడుచర్ల (జనంసాక్షి):**
ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా రామాపురం బిసి గురుకుల పాఠశాల నందు స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆసనాలు , ప్రాణాయామం ధ్యానం గురించి శిక్షణ ఇచ్చి, విద్యార్థులచే ధ్యానం చేయించారు. మనిషిలో మానవ విలువలు పెంపొందించడానికి శారీరక మానసిక ఆరోగ్యానికి ఈ సాధన ప్రతి వ్యక్తికి తోడ్పాటు అందిస్తుందని విద్యార్థులకు ఏకాగ్రత కోసం కొన్ని ప్రత్యేక ఆసనాలు చేయించి ధ్యానం చేయించారు. శరీరాన్ని శుభ్ర పరచుకోవడానికి స్నానం ఎలా ముఖ్యమో మనసును, బుద్ధిని శుద్ధి చేసుకోవడానికి ధ్యానం ఎంతో ముఖ్యమని శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి వారు సూచించిన ధ్యాన సాధన విధాన విధానాన్ని పిల్లలకు చూపించి చేయించారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, బస్తీ దవాఖానా డాక్టర్ సాయిరాం మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి ఆరోగ్యంగా జీవించడానికి ఇవి బాగా తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కుటుంబ ట్రస్ట్ సభ్యులు పుష్పలత, నరసయ్య, కవిత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజసేవే లక్ష్యంగా శ్రీవాసవి సేవాసమితి సేవలు




**సూర్యాపేట (జనంసాక్షి):** సమాజ సేవలో తమ వంతుగా సేవలందించా లనే ఉద్దేశంతో శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మొట్ట మొదటిసారిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని శ్రీవాసవి సేవా సమితి గౌరవ చైర్మన్ ఈగ దయాకర్ గుప్తా, అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో సూర్యాపేట జిల్లా శ్రీవాసవి సేవాసమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన ఈ సంఘానికి జాతీయ గౌరవ అధ్యక్షులుగా మాజీ మంత్రి టీజీ వెంకటేష్ నేతృత్వంలో అంచలంచెలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు.కరోనా సమయంలో రెండు ఉభయ రాష్ట్రాల్లో కొన్ని వేల మందికి ఆనందయ్య మందును పంపిణీ చేసినట్లు తెలిపారు. నూతన సంవత్సరం 2026 నుండి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం,అట్టడుగు పేద ప్రజలకు సేవలు అందించే లక్ష్యంగా తమ వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ సలహాదారులుగా గోపారపు రాజు, ప్రధాన కార్యదర్శిగా దేవరశెట్టి నాగరాజు, కోశాధికారిగా సోమా ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మిర్యాల సుధాకర్, కక్కిరేణి చంద్రశేఖర్, పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోట నరసయ్య, నూక రవిశంకర్ ను నియమించినట్లు తెలిపారు. సహాయ కార్యదర్శులుగా బొమ్మిడి అశోక్, సోమా సుమన్ కుంచపర్తి రాజు, బొల్లం సురేష్, బచ్చు శ్రీనివాస్, తప్పి అనిల్ కుమార్, వీరవెల్లి విజయ శంకర్, మహంకాళి ప్రణీత్, కర్నాటి కృష్ణ , తోణుకునూరి కృష్ణమూర్తి,కార్యవర్గ సభ్యులుగా పోలా లక్ష్మీనారాయణ, కోటా శివ, చల్లా శశిధర్ ,వందనపు వెంకటేశ్వర్లు, కొండ అనిల్ కుమార్ సోమ ధనుంజయ్, మీలా లక్ష్మణరావు వాసా చంద్రశేఖర్, బిక్కుమళ్ళ సంతోష్, మిర్యాల పవన్ లను నియమించినట్లు తెలిపారు.ఈ నూతన కమిటీ రెండు సంవత్సరాలపాటు తమ సేవలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గుండా పరమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## యువత, విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి

**కోదాడ,( జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యూత్ ఎస్పోర్ట్స్ ఆధ్వర్యంలో కోదాడ ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ కేంద్రం లో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిజిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి హాజరయ్యారు . అనంతరం మాట్లాడుతూ దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం యువత డ్రక్స్, మాదక ద్రవ్యల కు బానిసలు కాకుండా క్రీడల వైపు దృష్టి సారించి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా ముందుకు వెళ్లే దిశగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దృష్టి సారించాయి.అందులో భాగంగానే ఆదివారం కోదాడ ఖేలో ఇండియా కబడ్డీ సహకారం తో క్రీడాకారుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు. యువత ప్రతి ఆదివారం సైకిల్ తొక్కి ఫిటినెస్ పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ క్రీడాకారుడు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఖేలో ఇండియా కబడ్డీ కోచ్ నామా నరసింహ రావు మరియు మాతంగి సైదులు ,క్రీడాకారులు తులసి రామ్, ఖాజా, సంతోష్, అనిల్, గోపి, నవీన్ పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులు వచ్చేనా..

## ఇబ్బందులు తొలగిపోయేన...?!




**చండూరు డిసెంబర్ 21 (జనంసాక్షి)**
గత రెండేళ్ల నుండి గ్రామ పంచాయతీలలో బిల్లులు పెండింగ్లో ఉండడంతో గ్రామ కార్యదర్శులు అనేక అవస్థలు పడుతున్నారు. గత సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గత రెండేళ్ల నుండి గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో... పై అధికారుల సూచన మేరకు కార్యదర్శులు వివిధ అభివృద్ధి పనుల కోసం తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టి గ్రామాల్లో పనులు చేయించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా... చూసుకున్నామని తెలిపారు. రెండేళ్ల నుంచి బిల్లులు పెండింగ్లోనే ఉండడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

# అమ్మ మీద ప్రేమతో కళా వేదిక ఏర్పాటు

## టిటిఏ సేవా డేస్‌లో భాగంగా సేవా కార్యక్రమాలు






**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవా డే స్- 2025లో భాగంగా సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలో కొనకంచి ఆదెమ్మ, బియ్యాల లింగమ్మ జ్ఞాపకార్థం బియ్యాల రమా కుమారి, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళావేదికను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు మాట్లాడుతూ కన్న తల్లి మీద ప్రేమతో పుట్టిన ఊరికి సేవ చేయాలన్న ఆశయంతో కళావేదిక నిర్మాణంతోపాటు అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ కు ఎల్ఈడి టీవీలు అందజేయడం అభినందనీయం అన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, యువత కోసం, పాఠశాల టాపర్లకు నగదు ప్రైజ్, దివ్యాంగులకు అవసరమగు పరికరాలు అందజేసేందుకు సహకరిస్తామనడం హర్షనీయం అన్నారు. బియ్యాల రమా కుటుంబం గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు. అమెరికాలో ఉండి కూడా ఉన్న ఊరిపై మమకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం నూతన గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమయ్యే విధంగా కళావేదిక నిర్మించడం, పిల్లల కోసం టీవీలు అందజేయడం అభినందనీయం అన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నవీన్ మల్లిపెద్ది, విజయపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రవీణ్ చింత, రమా కుమారి, మయూర్ బండారు, శ్రీనివాస్ గూడూరు, స్వాతి చెన్నూరి, సంగీత రెడ్డి కవితా రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల,వార్డుమెంబర్లకు ఘన సన్మానం

- ○గ్రామాభివృద్ధికి చుక్కాని సర్పంచి
- ○అందర్నీ కలుపుకుంటూ సర్పంచి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి
- ○మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**మునుగోడు డిసెంబర్ 21(జనంసాక్షి):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత, మూడోవిడత, గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు, వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, ఘట్టుప్పల్, చండూరు, నాంపల్లి, మర్రిగూడ మండలాల నూతన సర్పంచులు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని నారాయణ పూర్, చౌటుప్పల్ మండలాల గెలిచిన గ్రామ సర్పంచులను, వార్డ్ మెంబెర్ లను ప్రతి ఒక్కరికి శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. సర్పంచి పదవి అనేది గ్రామానికి చుక్కాని లాంటిదని తన పర బేధాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి గెలిచిన సర్పంచులు వార్డ్ మెంబర్లు తోడ్పడాలని సూచించారు. ఎన్నికల వరకే పార్టీలు అని ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీలకతీతంగా నిరుపేదలకు అండగా నిలవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. గ్రామ ప్రథమ పౌరుడిగా, పౌరురాలిగా ప్రతి ఒక్కరికి కష్టసుఖాలలో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల ముఖ్య నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లు మునుగోడు లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవడంతో క్యాంపు కార్యాలయం అంతా కోలహలంగా మారింది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తలతో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచి స్నేహబంధాన్ని చాటుకున్న మిత్రులు

## స్నేహితుని కుటుంబానికి 74,000 వేల ఆర్థిక సాయం అందజేత...

## 2001-2002 పదవ తరగతి బ్యాచ్ యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు



**మర్రిగూడ, డిసెంబర్ 21(జనంసాక్షి)** మర్రిగూడ మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన మాధగోని వెంకటేష్ నవంబర్ 8న రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ గ్రామంలో తాను నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్ద ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించడం జరిగింది, మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు, వెంకటేష్ తో పాటు పదవ తరగతి విద్యను అభ్యసించిన 2001-2002 పదవ తరగతి బ్యాచ్ యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లాస్ మెంట్స్ అందరూ కలిసి 74 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అజిలాపురం గ్రామంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ చిత్రపటానికి స్నేహితులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అతనికి ఉన్న స్నేహబంధాన్ని తలచుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. వెంకటేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పునూతల కృష్ణయ్య, రొక్కం మసూదన్ రెడ్డి, వెంకట్ బాబు, పాండురంగారెడ్డి, సిద్ధపురం జంగయ్య, వల్లముల శ్రీను, రామాచారి, రమేష్, శ్రీను, కొండల్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# జయ హైస్కూల్‌లో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



**సూర్యాపేట (జనంసాక్షి):** అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జయ హైస్కూల్ లో విద్యార్థులు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ మండలి గురూజీ చాడపాపిరెడ్డి మాట్లాడుతూధ్యానం విద్యార్థులకు ఒత్తిడి తగ్గించడం, ఏకాగ్రత పెంచడం, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, మెరుగైన విద్యా పనితీరు వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుందని, ప్రశాంతతను పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులు ధ్యానం చేయడం ద్వారా వారి యొక్క మానసిక పరిణతి, మానసిక వికాసం అనేది కూడా పెరుగుతుందని తెలిపారు. ధ్యానం అనేది రెగ్యులర్ గా ప్రాక్టీస్ చేయడం వల్ల విద్యార్థుల్లో క్రియేటివ్ ఇంటెలిజన్స్ అనేది పెరుగుతుందని పేర్కొన్నారు. వారు విద్యను అభ్యసించే పద్ధతుల్లో మార్పులు పరీక్షలలో అధిక శాతం ఉత్తీర్ణత అవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో గుర్రంపోడులో మెగా మహిళా ఉచిత వైద్య శిబిరం



**గుర్రంపోడు:డిసెంబర్ 21, (జనంసాక్షి)** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలానికి చెందిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు చింతరెడ్డి కృష్ణారెడ్డి, జయలక్ష్మి, ప్రవీణ్ రెడ్డి, ప్రశాంతి ల ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి మండలంలోని మహిళలు భారీగా తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాల ప్రముఖ వైద్యులు సుమారు 500 మంది మహిళలకు థైరాయిడ్, గర్భకోశ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన మహిళలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి హాజరైన మహిళలు మాట్లాడుతూ.. మహిళలకు సంబంధించిన వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యులు, మెడికల్ అసిస్టెంట్లు, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు, మండలంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టి జె యు రాష్ట్ర కార్యదర్శి స్వామి జన్మదిన వేడుకలు



**భువనగిరి, డిసెంబర్ 21(జనంసాక్షి)** తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి జన్మదిన సందర్భంగా భువనగిరి పట్టణంలో ఆయనకు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారితోపాటు టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ. ఖాజా ఫేసిద్దీన్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి మరియు పాండు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21(జనం సాక్షి): పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భూదాన్ పోచంపల్లి ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న జోగు పవన్ కల్యాణ్ కు క్లబ్ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కూరు నరసింహస్వామి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం లయన్స్ క్లబ్ ముఖ్య లక్ష్యమని, అవసరంలో ఉన్నవారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాపోలు వేణు, కోశాధికారి కర్నాటి నరసింహ, ఉపాధ్యక్షుడు బందారపు లక్ష్మణ్, డైరెక్టర్లు డాక్టర్ సీత, భాస్కర్ ఏలే, హరిశంకర్, గంజి బాలరాజు, రచ్చ భాస్కర్, కుడికాల రామ్ నరసింహ, భోగ నటరాజ్, నామాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.